ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 100
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 24 సెప్టెంబర్ 2024 | పేజీలు 6

## సమ్మిరెడ్డికి నివాళి అర్పించిన రోహిత్



5




# గ్రేటర్‌పై వివాదం

- మూడు గ్రామాల్లో వ్యతిరేకత
- మిగతా చోట్ల భిన్నాభిప్రాయాలు
- కొత్తపల్లి మున్సిపాలిటీలోనూ అదే తీరు

6

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ గా మార్చేందుకు రంగం సిద్ధమవుతుండగా.. విలీనానికి ప్రతిపాదించిన గ్రామాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహా నగరంగా మారడానికి అవకాశం ఉన్న కరీంనగర్ నగరాన్ని మరింత విస్తరించాలనే ఆలోచనతో మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రేటర్ కరీంనగర్ కోసం ప్రతిపాదనలు పంపించాలంటూ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు బొమ్మకల్, చింతకుంట, గోపాల్ పూర్, దుర్శేడు, మల్కాపూర్, లక్ష్మీపూర్ గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేసే దిశగా ప్రతిపాదనలను కోరారు. అయితే ఆయా ప్రాంతాల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రకటన వెలువడిన వెంటనే చింతకుంట గ్రామస్తులు రాస్తారోకో చేపట్టి విలీనానికి వ్యతిరేకంగా తమ నిరసన వ్యక్తం చేయగా.. గోపాల్ పూర్, దుర్శేడు గ్రామ ప్రజలు సోమవారం రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేసి తమ వ్యతిరేకతను వ్యక్తపరిచారు. అయితే విలీనం పట్ల మెజారిటీ వర్గాల నుంచి సానుకూలత వ్యక్తమవుతుండటం గమనార్హం.



2

## రుణమాఫీపై కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటాం

### దళిత బంధు కోసం కలెక్టరేట్ ముట్టడి | హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ఆగస్టు 15 వరకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 49 వేల కోట్లకు కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో మీటింగ్ పెట్టినప్పుడు రుణమాఫీ మొత్తం 49 వేల కోట్లు అవసరం ఉంటుందని చెప్పి తర్వాత తొండి చేసి రైతుల రుణమాఫీ విషయంలో 100శాతం రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేశాడని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయం లో 40,000 కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సమయంలో తొమ్మిది వేల కోట్లు తగ్గించి 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారని, బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చివరికి కేవలం 17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. 47 లక్షల మంది రైతులకు చేస్తామని చెప్పి కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు.

## టీటీడీ లడ్డు కల్తీ దురదృష్టకరం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో లడ్డు కల్తీ కావడం దారుణమన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని, నలుగురిని ఎక్స్ ఆఫీసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు.

## అభ్యుదయ మాల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దండి రవీందర్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సుభాష్ నగర్ 22,వ డివిజన్ అభ్యుదయ మాల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా దండి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు... సోమవారం సుభాష్ నగర్ లో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షునిగా దండి రవీందర్ తోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... అభ్యుదయ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని.. దండి రవీందర్ వెల్లడించారు.. ఉపాధ్యక్షులుగా గంజి శ్రీనివాస్ ఇరుకుల్ల యాదగిరి ప్రధాన కార్యదర్శిగా ఇస్సుల్ల కృష్ణ సహాయ కార్యదర్శిగా ఎగ్గడి జగన్ గంజి రమేష్, కోశాధికారిగా ఎడ్ల రాజశేఖర్ కార్యవర్గ సభ్యులుగా పులి సుధీర్ రాసూరి కనకయ్య చిగిరి లింగయ్య ఇసుకుల్ల రాజ్ కుమార్ ఎన్నికయ్యారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఆధ్వర్యములో ఉద్యమ కారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని చిగురుమామిడి మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. చిగురుమామిడి మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమము ఉవ్వెత్తున ఎగిసి పడడానికి తెలంగాణ అమరవీరులు, ఉద్యమ కారులు అగ్ర పథాన నిలిచారన్నారు.

# రుణమాఫీ పై కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటాం

- దళిత బంధు కోసం కలెక్టరేట్ ముట్టడి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఆగస్టు 15 వరకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 49 వేల కోట్లకు గాను కేవలం 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో మీటింగ్ పెట్టినప్పుడు రుణమాఫీ మొత్తం 49 వేల కోట్లు అవసరం ఉంటుందని చెప్పి తర్వాత తొండి చేసి రైతుల రుణమాఫీ విషయంలో 100% రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేశాడని అన్నారు . అసెంబ్లీ ఎన్నికల సమయంలో 40,000 కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సమయంలో తొమ్మిది వేల కోట్లు తగ్గించి 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పారని, బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చివరికి కేవలం 17,934 కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ 47 లక్షల మంది రైతులకు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో 7500 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశామని చెప్పారని అన్నారు. అసలు ఈ ప్రభుత్వం రైతులతో ఎందుకు ఆడుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. రైతు రుణమాఫీ పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ 40శాతం మంది రైతులకు మాత్రమే చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని, ఇంకా కొన్ని రోజులు అయితే పంటలు కోతలు కూడా పూర్తవుతాయని అన్నారు. రైతు భరోసా విషయంలో కూడా ప్రభుత్వం రెండు ఎకరాలు మూడెకరాల అంటూ మాట్లాడుతుందని, రైతులందరికీ షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా రుణమాఫీ పూర్తి చేయని యెడల కాంగ్రెస్ నాయకులను మొదలు పెట్టుకొని ముఖ్యమంత్రి వరకు బయట తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బందు పైలెట్ ప్రాజెక్టును హుజురాబాద్ లో 18 వేల కుటుంబాలకు అందించారని, అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్లు గందె రాధిక శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ పటేల్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం.267.వినతులు వచ్చాయి. నేడు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.. రోజురోజుకూ చిన్నారులపై వీధి కుక్కలు, కోతుల దాడులు పెరుగుతున్నందున.. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయా మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. వెటర్నరీ సిబ్బందితో కలిసి పాఠశాలలకు వెళ్లి దాడులకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 వేల మంది విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్నామని.. అధికారులు క్షేత్రస్థాయిలో వాటి నాణ్యత పరిశీలించి, అందరికీ అందాయా లేదో వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2023 జూన్ నాటికి ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా రెవెన్యూ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.

# సీలింగ్ భూములపై రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములు లీజుకు ఇవ్వాలి. ఈరోజు ప్రజావాణిలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత, బేక్కంటి రమేష్ లు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి నెం.1052/%జీ%/75లో సీలింగ్ కేసులో కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు బొమ్మకల్ గ్రామంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను లీజుకు ఇవ్వాలని లేదా భూములేని పేదలకు పంచాలని దరఖాస్తు చేయడం జరిగింది.చేశారు. నెం.1052// 75లో కేసులోని ప్రభుత్వం స్వాదినం కరీంనగర్ రూరల్ మండలం నాగునూర్ గ్రామంలోని సీలింగ్ భూములు సర్వే నెంబర్ . 383,438, 439,443, 549, 550, 581, 584 మరియు బొమ్మకల్ గ్రామంలోని సర్వే నెంబర్ లు 114,115 భూములను 30-09-2006న పంచనామా ద్వారా ప్రభుత్వం పై సర్వే నెంబర్ లో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు.

క్యాష్ లెస్
నగదురహిత
వైద్య సేవలు

సింగరేణి
ఉద్యోగులకు రిటైర్డ్ వారికి

హెల్త్ ఇన్సూరెన్స్
అన్ని రకాల ఇన్సూరెన్స్ హోల్డర్స్

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

కరీంనగర్

Helpline
9985 104 108

ఫార్చ్యూన్
మెడ్‌కేర్ హాస్పిటల్
RAY OF HOPE

సివిల్ హాస్పిటల్ ప్రక్కన, కరీంనగర్

## పిడిఎస్‌యు 50 సంవత్సరాల పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ ఎలగందల్ టైమ్స్ : అక్టోబర్ 24న జరిగే పిడిఎస్‌యు 50 సంవత్సరాల అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం కోరుతూ. పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ.... 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్‌యు నిలబడి విద్యార్థుల విద్యా హక్కుల కోసం వీరోచితంగా పోరాడిందని." దున్నేవారికే భూమి"నినాదంతో మన దేశంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరి శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాలతో ప్రభావితమైన ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్ జార్జి రెడ్డి నాయకత్వంలో ను ఏర్పరిచారని అప్పటివరకు ఉస్మానియాకే పరిమితమైన జార్జిరెడ్డి విరమరణంతో 1974లో కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నేతృత్వంలో పిడిఎస్‌యు ఏర్పడిందని 1974 అక్టోబర్ 12,13 మొదటి రాష్ట్ర మహాసభ హైదరాబాద్ లో జరుపుకుంది.

## ప్రభుత్వ సంక్షేమ కళాశాల వసతి గృహాల్లో సీట్ల సంఖ్యను పెంచాలి



కరీంనగర్ ఎలగందల్ టైమ్స్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణిలో వినతి పత్రం అడిషనల్ కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచాలని మరియు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందువలన అనేకమంది విద్యార్థులు చుట్టుప్రక్కల మారుమూల ప్రాంతం నుండి చదువుకోవడానికి వస్తున్నారు వారికి కావున ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు వసతి గృహాలనీ ఏర్పాటు చేసి వారికి వసతి కల్పించాలని కోరారు. సంఖ్యను పెంచి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది...

## నేత్ర దానం చేసిన జెర్రీపోతుల ఆంజనేయులు

కరీంనగర్ ఎలగందల్ టైమ్స్ : బొమ్మకల్ గ్రామంలోని ప్రియదర్శని కాలనీకి చెందిన జెర్రీ పోతుల ఆంజనేయులు 45 సంవత్సరాలు దుర్షడ్ బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా అతని కోరిక మేరకు కుటుంబ సభ్యులు నేత్రదానము చేసినారు ఎల్వి ప్రసాద్ వైద్యశాల సిబ్బందిచే నేత్రాలను సేకరించి ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల యశ్వంత్, జెర్రీపోతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి సరఫరా రిజర్వాయర్ ను సందర్శించిన మేయర్

- భగత్ నగర్ మంచి నీటి సరఫరా రిజర్వాయర్ ను సంధర్శించిన మేయర్ యాదగిరి సునీల్ రావు
- రిజర్వాయర్ లో మంచి నీరు సరఫరా అవుతున్న తీరు, వాటర్ సంపు, ప్యానల్ బోర్డు, మోటారు పంపులు, లీకేజీ వాల్స్ ను తనిఖీ చేసి పరిశీలించిన మేయర్
- నీటిని సేకరించి స్వయంగా నీటి నాణ్యతను తనిఖీ చేసిన మేయర్
- నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులు, రిజర్వాయర్ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ



కరీంనగర్ ఎలగందల్ టైమ్స్ : నగరపాలక సంస్థ పరిదిలోని అన్ని మంచి నీటి రిజర్వయర్ల లలో సంవత్సర కాలం మేయింటనెన్స్, మరమ్మతు పనుల కోసం అంచనాలు తయారు చేసి టెండర్ పిలవాలని ఇంజనీరింగ్ అధికారులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా లో భాగంగా సోమవారం రోజు 33 వ డివిజన్ భగత్ నగర్ పోలీస్ క్వాటర్స్ పరిదిలో తలెత్తిన త్రాగు నీటి సమస్యల దృష్ట్యా భగత్ రిజర్వాయర్ ను సందర్శించారు. డీఈ అయూబ్ ఖాన్, ఏఈ గట్టు స్వామీతో కలిసి రిజర్వాయర్లతో మంచి నీటి సరఫరా అవుతున్న తీరు, వాటర్ సంపు, ప్యానల్ బోర్డు, మోటారు పంపులు, గేట్ వాల్స్ ను తినిఖీ చేశారు. పోలీస్ క్వాటర్స్ స్మార్ట్ రోడ్డులో గల భగత్ నగర్ రిజర్వాయర్ వద్ద గల గేట్ వాల్ లీకేజీలను పరిశీలించారు. గేట్ వాల్స్ మరమ్మతులు చేసి... వాటర్ లీకేజీలను అరికట్టాలని.... రిజర్వాయర్ లో ప్యానల్ బొర్డు మరమ్మతులు చేసి... రిజర్వాయర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని ఇంజనీరింగ్ అధికారులు, రిజర్వాయర్ సిబ్బంది ని ఆదేశించారు. అనంతరం డబ్బాలో నీటిని సేకరించి.... స్వయంగా నీటి నాణ్యతను తనిఖీ చేశారు. రిజర్వాయర్ పహారి గోడ శిథిలావస్థకు చేరి కూలి పోవడంతో నూతన పహారి గోడ నిర్మాణం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల త్రాగు నీటి సరఫరా లో ఎలాంటి నిర్లక్యం చేసినా ఉపేక్షించేది లేదని కఠిణ చర్యలు తీస్కుంటామని అధికారులు, సిబ్బంది కి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నగరపాలక సంస్థ పరిదిలో గల భగత్ నగర్ మంచి నీటి రిజర్వాయర్ తో పాటు మార్కెట్ రిజర్వాయర్, కోర్టు రిజర్వాయర్, అంభేడ్కర్ నగర్ రిజర్వాయర్, ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ రిజర్వాయర్, గిద్దెపెరుమాండ్ల టెంపుల్ రిజర్వాయర్, గౌతమీనగర్ రిజర్వాయర్, విద్యానగర్ రిజర్వాయర్, మార్కు పేడ్ రిజర్వాయర్, హౌజింగ్ బోర్డు రిజర్వాయర్లు మరియు ఫిల్టర్ బెడ్ లలో ఎలాంటి సమస్యలు తలెత్తిన అత్యవస మరమ్మతు పనులు, మేయింటనెన్స్ కోసం అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు.

# గోపాలపూర్ చౌరస్తా వద్ద ధర్నా

కరీంనగర్ ఎలగందల్ టైమ్స్ : కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాలను కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనం చేసే ప్రతిపాదనలను ప్రభుత్వం విరమించుకోవాలని కరీంనగర్ రూరల్ మండలం గోపాలపూర్, దుర్షెడ్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీల తో... పాటు ఆయా గ్రామ ప్రజలునేడు గోపాలపుర్ చౌరస్తా వద్ద రాస్తరోకో చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు... ఈ సందర్భంగా ఆయా గ్రామాలనుంచి ప్లకార్డులను చేతబట్టి ర్యాలీగా వచ్చి చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.. గ్రామపంచాయతీలు ముద్దు కార్పొరేషన్ వద్దు అంటూ నినాదాలు చేశారు.. మాకు తగు



న్యాయం చేయాలంటూ రోడ్డు పై బైటయించారు.ఈ సందర్భంగా గోపాలపూర్ గ్రామానికి చెందిన రైతు మంద రాజమల్లు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాల క్రితం నుండి ఈ యొక్క కరీంనగర్ కార్పొరేషన్ లో మా చుట్టుపక్క గ్రామాలను విలీ నం చేసేటువంటి ప్రతిపాదనలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని... అప్పటి మంత్రి ఎం.సత్యనారాయణ రావును మా యొక్క గ్రామ ప్రజలం అందరం కలిసి వెళ్లి గ్రామాలను విలీనం చేయవద్దని విన్నవించుకోగా వారు వెంటనే స్పందించి ఆ ప్రతిపాదనను అప్పుడు విరమించుకోవడం జరిగిందని గుర్తు చేశారు.. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత ఏర్పడినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం లో కూడా విలీనం ప్రతిపాదనలు వచ్చాయని... అయితే అప్పటి రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ కు వెళ్లి సమస్యను విన్నవించగా వెంటనే వారు స్పందించి నగరపాలక సంస్థ లో గ్రామాలను విలీనం కాకుండ చూసారని గుర్తు చేసారు...ఐతే కేవలం ఇక్కడి ప్రజలు తనని ఓడగట్టారనే కక్ష తోనే మళ్ళీ విలీన ప్రతిపదానలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెరమీదికి తీసుకోచ్చారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కరీంనగర్ ఎలగందల్ టైమ్స్ : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భారతీయ న్యాయ సంహిత చట్టం 106(1) రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులకు రూ .4500 జీవన భృతి సౌకర్యం కల్పించాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి పరిధిలోకి తీసుకు రావాలని ఈరోజు రేపు జిల్లా వ్యాప్తంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్సుర్స్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో సంఘర్షణ యాత్ర చేపట్టడం జరిగింది. ఈ సంఘర్షణ యాత్ర ఈరోజు వీణవంకలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్‌ప్రారంభించారు.అసంఘటిత రోడ్డు రవాణా కార్మికులు ఎల్లప్పుడూ ప్రయాణికులను మరియు వస్తువులను వివిధ గమ్యస్థానాలకు రవాణా చేయడానికి 24 గంటలు



రోడ్లపై ఉంటున్నారు. భారతదేశంలో వ్యవసాయ తర్వాత అతిపెద్ద రంగం రవాణా రంగం. తీవ్రమైన వేడి ,చలి, వర్షం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని పనిచేస్తున్నారు. వీరి పని స్వభావం చాలా ప్రమాదకరమైనది.తమ తప్పేమీ లేకపోయినప్పటికీ ఎప్పుడు ఏ ప్రమాదంలో పడతారో తెలియదు. అందుకని వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భారతీయ న్యాయ సంహిత 106(1) రద్దు చేయాలని, ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో, టాటా ,ఏసీ క్యాబ్ డ్రైవర్లకు జీవన భృతి నెలకు 4500 ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్ తగ్గించి జిఎస్ పరిధిలోకి తీసుకురావాలని, ఇందిరమ్మ ఇండ్ల ఇండల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు చేయాలని, ఎంవి యాక్ట్ 2019 చట్టంలో సవరణ చేయాలని, ఆటోలకు ఫిట్నెస్ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, ట్రాన్స్పోర్ట్ వాహనాలకు సింగిల్ పర్మిట్ విధానం తీసుకురావాలని, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ ,గ్రీన్ ట్యాక్స్ ఛార్జింగ్ తగ్గించాలని, ఓలా ఉబర్ రాపిడు జస్ట్ డయల్ యాప్ ను తీసుకురావాలని జరుగుతున్నది.

### తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించద్దు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలనే నిర్ణయం సరైనది కాదని ఆర్యవైశ్య మహాసభ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కన్నకృష్ణ అన్నారు. సోమవారం నగరంలోని తారక హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపై ఆర్యవైశ్యలు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. రామిడి శ్రీధర్, సేవాదళ్ అధ్యక్షులు, ఎలగందుల మునిందర్, వివాహ పరిచయ వేదిక చైర్మన్ రాచమల్ల భద్రచయ్య, మీడియా కన్వీనర్ చిట్టిమల్ల మహేందర్, ప్రతినిధులు పాల్గొన్నారు.

### జీవన తత్వ గీత శ్రీమద్భగవద్గీత



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ఈశ్వరుడు ప్రతి ఒక్కరి హృదయాలలో ఉన్నాడని, అదే విషయం భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడు బోధించాడని ప్రముఖ కవి ,ఆధ్యాత్మికవేత ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం సెప్టెంబర్ 22న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి మినీ హాల్లో వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వం వహించిన జీవన తత్వగీత విశ్వజనహిత సంహిత శ్రీమద్భగవద్గీత పుస్తకావిష్కరణ సభకి ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుడు కర్తవ్యపాలన మరిచి నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయి నప్పుడు భగవద్గీతలోని ఒక శ్లోకం చదివినా, ఒక్క పాదం చదివినా ముందుకు సాగుతాడని అన్నారు.

### బ్లాక్ డే కార్యక్రమం చేసిన ట్రేడ్ యూనియన్స్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సెప్టెంబర్ 23న దేశవ్యాప్తంగా కేంద్ర 'రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు గీత భవన్ చౌరస్తాలో సిఐటియు ు ఏఐటియుసి,పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త బ్లాక్ డే పిలుపును జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక స్వదేశీ ,విదేశీ గుత్త కంపెనీలకు అనేక సమ్మెలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి పట్టడం లేదు అన్నారు.

# గ్రేటర్‌పై వివాదం...

- మూడు గ్రామాల్లో వ్యతిరేకత...
- మిగతా చోట్ల భిన్నాభిప్రాయాలు..
- కొత్తపల్లి మున్సిపాలిటీలోనూ అదే తీరు...




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ గా మార్చేందుకు రంగం సిద్ధమవుతుండగా.. విలీనానికి ప్రతిపాదించిన గ్రామాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహా నగరంగా మారడానికి అవకాశం ఉన్న కరీంనగర్ నగరాన్ని మరింత విస్తరించాలనే ఆలోచనతో మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రేటర్ కరీంనగర్ కోసం ప్రతిపాదనలు పంపించాలంటూ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు బొమ్మకల్, చింతకుంట, గోపాల్ పూర్, దుర్శేడు, మల్కాపూర్, లక్ష్మీపూర్ గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేసే దిశగా ప్రతిపాదనలను కోరారు. అయితే ఆయా ప్రాంతాల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రకటన వెలువడిన వెంటనే చింతకుంట గ్రామస్తులు రాస్తారోకో చేపట్టి విలీనానికి వ్యతిరేకంగా తమ నిరసన వ్యక్తం చేయగా.. గోపాల్ పూర్, దుర్శేడు గ్రామ ప్రజలు సోమవారం రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేసి తమ వ్యతిరేకతను వ్యక్తపరిచారు. అయితే విలీనం పట్ల మెజారిటీ వర్గాల నుంచి సానుకూలత వ్యక్తమవుతుండటం గమనార్హం.

**గతంలోనే చేర్చాల్సి ఉండే...**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే బొమ్మకల్, చింతకుంట గ్రామాలను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయాల్సి ఉందని చెబుతున్నారు. రాజకీయ కారణాలతో ఆ రెండు గ్రామాలను మినహాయించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. నగరంతో పూర్తిగా కలిసిపోయి ఉన్న ఈ రెండు గ్రామాలను మినహాయించి ఎక్కడో ఉన్న వల్లంపహాడ్ ను కార్పొరేషన్ పరిధిలో చేర్చడం కూడా వివాదాస్పదంగా మారింది. అయితే బీఆర్ఎస్ సర్కారుకు వ్యతిరేకంగా ఎవరూ ప్రశ్నించకపోవడంతో వాటిని మినహాయించి మిగిలిన వాటిని మాత్రమే కార్పొరేషన్ లో చేర్చారు. విలీనం చేయడం తప్పనిసరి అని తెలిసినా కూడా చింతకుంట గ్రామస్తులు ఆందోళనకు దిగడం వెనుక రాజకీయ కారణాలు ఉండి ఉంటాయనే అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలకమైన సర్పంచు పదవిని దక్కించుకుంటే నగర పరిసర గ్రామాలు కావడంతో విపరీతమైన ప్రాధాన్యత కలిగి ఉంటామని ఆలోచనతో ఉన్న నేతలందరూ తాజాగా మంత్రి ప్రకటనతో ఖంగుతిన్నారని తెలుస్తోంది.

**ఐదేళ్ళకే కొత్తపల్లి పరిమితం...**

కొత్తపల్లి మేజర్ గ్రామపంచాయతీని 2020 మున్సిపల్ ఎన్నికల సమయంలో కొత్తపల్లి మున్సిపాలిటీగా హోదా కల్పించారు. తొలిసారిగా రిజర్వేషన్ బీసీ జనరల్ రాగా.. రుద్ర రాజు తొలి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అయితే గడిచిన ఐదేళ్ళ కాలంలో ఈ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమేననే ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు రాకపోవడం.. పంచాయతీ కాకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులూ ఆగిపోవడంతో చిన్న చిన్న పనులకు కూడా ఇబ్బందులు పడ్డారని తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో కార్పొరేషన్ లో విలీనం జరిగితే శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ద్వారా ఆశించిన అభివృద్ధి సాధించే అవకాశం లేకపోలేదని కూడా చెబుతున్నారు. అయితే ఇక్కడ వ్యక్తమవుతున్న వ్యతిరేకత కూడా రాజకీయ పరమైనదే తప్ప ప్రజల్లో ప్రత్యేకంగా వ్యతిరేకభావం ప్రదర్శించడం లేదంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారి ఐదేళ్ళు తిరగకముందే గ్రేటర్ కరీంనగర్ లో విలీనం ద్వారా కొత్తపల్లి సరికొత్త అధ్యయనానికి తెర తీయనున్నది.

**రైతులకు ఇబ్బందికరమే...**

అయితే మరోవైపు వ్యవసాయ భూములు అధికంగా ఉన్న గోపాల్ పూర్, దుర్శేడు గ్రామాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయం ద్వారా జీవనోపాధి పొందుతున్నరైతులు రానున్న కాలంలో తమ భూములకు ఆస్తి పన్ను విధిస్తే అడ్డగోలుగా ఉంటుందనే ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అత్యధిక కూరగాయల సాగుకు గోపాల్ పూర్ పేరొందింది. వందలాది ఎకరాలను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతుండగా.. కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయడం ద్వారా తమకు ఆర్థికంగా ఇబ్బందికరంగా మారవచ్చని భయపడుతున్నారు. భూముల ధరలు పెరిగే అవకాశం ఉన్నా .. వ్యవసాయంపైనే ఆధారపడిన కుటుంబాలకు మరో మార్గం లేనందున పట్టణీకరణ వల్ల తమకు నష్టమేనని వారు కలవరపడుతున్నారు. రైతాంగానికి ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభిస్తే ఆ వర్గాలు ఊరట చెందే అవకాశం ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.



**బీఆర్ఎస్, బీజేపీ నేతలే అడ్డుకుంటున్నారు...**
**- పీసీసీ కార్యదర్శి అంజన్ కుమార్**

నగరపాలక సంస్థ పరిధిలో ఒక మున్సిపాలిటీ, ఆరు గ్రామాలను విలీనం చేయడం ద్వారా మరింత అభివృద్ధి చేయవచ్చంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక సదుద్దేశ్యంతో ప్రతిపాదనలు పంపారని పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజనీకుమార్ తెలిపారు. కొంత మంది బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ నిరుద్యోగ నాయకులు తమ స్వలాభం కోసం గ్రామ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. నగరానికి 10 కిలోమీటర్ల పరిధిలోనే ఉన్నందున విలీనం చేయాల్సిన అవసరం ఉందని.. ఈ విషయం తెలిసినా ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. విలీనమైతే రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్ళు, స్వచ్ఛమైన తాగునీరు, శానిటేషన్, వీధిదీపాలు సహా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందవచ్చన్నారు. ఈ విషయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలేమిటో కూడా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. విలీనం గురించి.. కేవలం కొందరు మాత్రమే దీనిని అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## జనజాగృతి ఆధ్వర్యంలో 25న హుస్నాబాద్‌లో కవి సమ్మేళనం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: హుస్నాబాద్ పట్టణంలో ఈ నెల 25 బుధవారం రోజున జనజాగృతి కళాసమితి ఆధ్వర్యంలో కవి, గాయక సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ చైతన్యానికి సాహిత్యం మూలస్తంభం లాంటిదని అన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపుటకు సాహిత్యం దోహదపడుతుందని తెలిపారు. నిర్వహిస్తామని అన్నారు. ఆరోజున కవులు, రచయితలు, గాయకులు హాజరై తమ కవితాగానం వినిపిస్తారని అన్నారు. ఈనెల జరగనున్న ప్రథమ సమావేశం ప్రముఖ కవి దేవర కనకయ్య వాళ్ల ఇంట్లో సాయంత్రం 6 గం.కు నిర్వహిస్తున్నామని హుస్నాబాద్ పట్టణంతోపాటు, నియోజకవర్గ స్థాయిలో ఉన్న కవులు రచయితలు గాయకులు తప్పకుండా హాజరు కావాలని సంపత్ తెలియజేశారు.